# ప్రజా పోరాటాలకు సన్నద్ధం కావాలి




మెయిన్‌లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 04 మే, 2025 | పేజీలు : 08

### దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడానికి

# ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది



**సన్న బియ్యం పంపిణీతో 84 శాతం నిరుపేదలకు ఆకలి తీరుతోంది**

**ధాన్యం పండించడంలో ఉమ్మడి రాష్ట్రంలోని రికార్డును అధిగమించాం**

**రాష్ట్ర సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**ప్రజాపక్షం/ హనుమకొండ ప్రతినిధి:** దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని, సన్న బియ్యం పంపిణీతో 84 శాతం నిరుపేదలకు ఆకలి తీరుతోందని, ధాన్యం పం డించడంలో ఉమ్మడి రాష్ట్రంలోని రికార్డును అధిగమించామని, రాష్ట్రంలో రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ కొనసాగుతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందన్నారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ, సుందరీకరణ పనులు ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాలం చెల్లిన ఐస్‌క్రీం ఉత్పత్తులపై టాస్క్‌ఫోర్స్ కొరడా

### అను మార్కెటింగ్ డిస్ట్రిబ్యూటర్ షాపులో రూ. 48వేల ఐస్‌క్రీం సీజ్




**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** గ్రేటర్ వరంగల్ పరిధి 1వ డివిజన్ ఎర్రగట్టు గుట్టలోని అను మార్కెటింగ్ ఐస్‌క్రీం డిస్ట్రిబ్యూటర్‌లో ఫుడ్ సేఫ్టీ నియమాలు పాటించకుండా తయారీ, గడువు ముగిసిన తేదీలు ముద్రించకుండా, పాడైన ఐస్‌క్రీం అమ్మకానికి సిద్ధంగా నిల్వ చేసిన దాదాపు మూడు రకాల సుమారు రూ. 48 వేల విలువ చేసే ఐస్‌క్రీం ఉత్పత్తులు స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. కాగా వరంగల్ మహా నగరంలో ఫుడ్ సేఫ్టీ విషయంలో నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో ఆటలు ఆడుతున్న వ్యాపారస్థుల పట్ల కఠినంగా వ్యవహరించాలనే గట్టి నిర్ణయంతో వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రంజీత్‌కుమార్ తన సిబ్బందితో గోలి కుమారస్వామి నడుపుతున్న అను మార్కెటింగ్ ఇన్‌స్పెక్టర్ రంజీత్‌కుమార్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు సంయుక్తంగా దాడిచేసి అమ్మకానికి సిద్ధంగా ఉన్న ఫుడ్‌సేఫ్టీ నియమాలు తరువాయి 4లో

### సంస్థ లక్ష్యాలను సాధించేందుకు

# సమష్టిగా కృషి

**ఏరియా జనరల్ మేనేజర్ ఎ.రాజేశ్వర్ రెడ్డి**



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సంస్థ నిర్ణయించిన లక్ష్యం మేరకు బొగ్గు ఉత్పత్తిని సమిష్టి కృషితో సాధించాలని సింగరేణి ఏరియా జీఎం రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం జీఎం ఆఫీసు కాన్ఫరెన్స్ హాల్ లో ఏరియా యొక్క బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత సంబంధించి అన్ని గనుల మేనేజర్స్, షిఫ్ట్ ఇంచార్జి లతో ఏరియా జనరల్ మేనేజర్ రాజే శ్వర్ రెడ్డి అధ్యక్షతన మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. అనంతరం జీఎం మాట్లాడుతూ సంస్థ నిర్దేశించిన ప్రకారం లక్ష్యాలను సాధించేందుకు అందరూ కూడా కృషి చేయాలని కోరారు. ఎస్‌డిఎల్ యంత్రముల పనిగంటలు పెంచాలని ఆయన సూచించారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఆయన అధికారులకు, ఉద్యోగులకు తెలియజేశారు. కార్మికులు తప్పనిసరిగా కార్మికులకు ఇన్సెంటివ్ రావాలంటే నిర్దేశించిన టన్నుల బొగ్గు రవాణ జరిగేలా చూడాలని కార్మికులు 22 రోజులకు తగ్గకుండా హాజరు కావాలని జియం కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి, ఎస్ఓ టు జీఎం ఎస్.కవీంద్ర, కెటికె ఓసి 2 పిఓ బిక్షమయ్య, ఎజీఎం (ఐఇడి) ఎస్.జ్యోతి, కేటీకే వన్ గ్రూపు ఏజెంట్ వెంకటరమణ, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేదలకే ఇందిరమ్మ : జిల్లా కలెక్టర్

**ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ**

**అక్రమాలకు పాల్పడితే చర్యలు**



**ప్రజాపక్షం/కొల్చారం:** కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో గృహ నిర్మాణ శాఖ, మండల ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల విచారణ ప్రత్యేక అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హులైన కుటుంబాలకు న్యాయం జరగేలా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా నిజంగా అవసరమైన ఇండ్లు లేని పేద కుటుంబాలకు ఇండ్లు ఇవ్వాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. గ్రామ, వార్డు స్థాయిలో అర్హులైన దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించి, వారిని ఎంపిక చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు లక్ష్యాల వారీగా నిర్దేశించుకొని అర్హుల ఎంపికను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలనలో ఎక్కడా కూడా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో సజావుగా సర్వే చేయాలని, ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా..అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని స్పష్టం చేశారు. అలాగే సర్వే చేసిన వివరాల పత్రాలను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. పరిశీలన చేసే క్రమంలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఎంపిక ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకోకూడదని, సాంకేతిక పరిజ్ఞానంతో విచారణ చేయడం జరుగుతుందని ఏదేని అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గ్రామాల వారీగా పరిశీలన పూర్తి కాగానే మొదటి విడత లో ఎంపిక చేసిన అర్హుల జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయంలోని నోటీసు బోర్డులో ప్రదర్శించాలని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు తక్షణమే నిర్మాణం చేపట్టేలా అవగహన కల్పించాలని అన్నారు. విడతల వారిగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుండేడు దేవాలయానికి విరాళం



**ప్రజాపక్షం/కమలాపూర్ :** కమలాపూర్ మండలంలోని గుండేడు గ్రామంలో ఏర్పాటు శివాలయం అభివృద్ధి కోసం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రూ. 10 లక్షల విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. గుండేడు గ్రామానికి చెందిన అన్ని కులాల పెద్దలు, అన్ని పార్టీల నాయకులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని కలిసి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ తాను గ్రామానికి పెద్ద కొడుకులా ఉంటూ గుండేడు గ్రామంలో ఆలయ అభివృద్ధి కోసం తన వంతు 10 లక్షల రూపాయలను అందజేస్తానన్నారు. ఆలయంలో ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని కోరారు. నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తక్కలపల్లి సత్యనారాయణ రావు, మాజీ ఎంపిపి లక్ష్మ ణ్ రావు, మాజీ జడ్పిటిసి నవీన్ కుమార్, డిసిపి డైరెక్టర్ పోరండ్ల కృష్ణ ప్రసాద్, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి రవి, కదురు తిరుపతి, రమేష్, రాజు, రవీందర్, ఐలయ్య తో పాటు గ్రామస్థులు, గ్రామపెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## స్వాతికి కెయు డాక్టరేట్

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** కాకతీయ విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగంలో సపరింగ్ అండ్ ప్రొటెస్ట్ ఇన్ సెలెక్ట్ నవల్స్ ఆఫ్ గీత హరిహరన్ అండ్ అనిత నాయర్ అనే పరిశోధన గ్రంథాన్ని డాక్టర్ దీపాజ్యోతి పర్యవేక్షణలో సమర్పించినందుకు గాను కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణధికారి డాక్టర్ కట్ల రాజేందర్ సంఘాల స్వాతికి డాక్టరేట్ ప్రకటించారు. స్వాతి కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రంలోనూ,కాకతీయ విశ్వవిద్యాలయంలోని పలు కీలక విభాగాలలో ను పనిచేసే అధికారులమన్ననలు పొందారు. స్వాతికి డాక్టరేట్ ప్రకటించి నందుకుగాను దూరవిద్య కేంద్రం ఉద్యోగ సంఘం నాయకులు ఉద్యోగులు , కాకతీయ విశ్వవిద్యాలయం ఉద్యోగులుహర్షం వ్యక్తం చేశారు.

## వైద్య సిబ్బంది సమయ పాలన పాటించకపోతే చర్యలు

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు



ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:వైద్య సిబ్బంది సమయ పాలన పాటించకపోతే చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ ఆరోగ్య కేంద్రాలు డిఎంహెచ్ఓ సాంబశివరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు సకాలంలోఅందించాలన్నారు. సంక్రమిత వ్యాధులు,అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలన్నారు. క్యాన్సర్, పాలియాటివ్ కేర్ సర్వేలో గుర్తించిన వారికి సేవలు అందించాలన్నారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నది కావున ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు, వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని, ఎండ దెబ్బకు గురి అయిన వారికి ప్రథమ చికిత్స చేయాలని, ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలన్నారు. ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో, ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పల్లె దవఖాన డాక్టర్లు , ఎల్డి కంప్యూటర్ నాగరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎజిపి శివ కుమార్‌ని పరమర్శించిన సొంటిరెడ్డి



**ప్రజాపక్షం/నెక్కొండ:** నర్సంపేట న్యాయస్థాన ఏజీపీ వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన బండి శివకుమార్ ను టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి తన బృందంతో శివకుమార్ ఇంటికి వెళ్లి శివకుమార్ను పరామర్శించారు. బండి శివకుమార్ కు గతంలో బైక్ యాక్సిడెంట్ లో కాలుకు దెబ్బ తగలగా ప్రస్తుతం కాలు ఇబ్బంది పెట్టడంతో వైద్యుల సూచన మేరకు సర్జరీ చేయించుకుని ఇంటికి వచ్చిన బండి శివకుమార్ ను సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి పరామర్శించారు. శివకుమార్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకు న్నారు. సొంటి రెడ్డి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, వరంగల్ జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కుసుమ చెన్నకేశవులు ,కేవీ సుబ్బారెడ్డి, మెరుగు విజయ్, చల్లా పాపిరెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్ రావు, ముప్ప వెంకటేశ్వర్ రెడ్డి, వజ్రాల వెంకట్ రెడ్డి , బండి భాస్కర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పోలీసుల నిఘా నీడలో నీట్ ప్రవేశ పరీక్ష

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం జరగనున్న నీట్ (యూ.జి) పరీక్ష సజావుగా నిర్వహించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సంబంధిత పోలీస్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేస్తూ మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న ఈ పరీక్షకు అభ్యర్థులను కేంద్రంలోనికి ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు మాత్రమే అనుమతించాలని. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని.పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్, /(144) సెక్షన్ అమలులో ఉంటుందని, సెంటర్ల వద్ద గుంపులు, గుంపులుగా తిరగడానికి వీలులేదని, 100 మీటర్స్ వపల ఉన్న అన్నీ జిరాక్స్ షాప్ మూసివేయాలన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్స్ ఎవ్వరూ ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకొని వెళ్లరాదన్నారు. అన్నీ పరీక్ష కేంద్రాలు సిసి కెమెరాల పర్యాయవేక్షణలో ఉంటాయన్నారు. సంబంధిత పోలీస్ అధికారులు ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని, పరీక్షా సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ.. పటిష్ట బందోబస్తు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. అలాగే పరీక్ష కు హాజరయ్యే అభ్యర్థులకు సీపీ సూచనలు చేస్తూ అభ్యర్థులు అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు, 2 పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, 1 పోస్ట్ కార్డ్ సైజ్ ఫొటోలను తప్పనిసరిగా తీసుకొని రావాలని అన్నారు.అభ్యర్థులు, ఇన్విజిలేటర్లల యొక్క ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించేది లేదని, అలాగే షూస్, సాక్స్, బెల్ట్, బంగారు,వెండి, ఇతర ఆభరణాలు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడవని, ఇవి లేకుండా అభ్యర్థులు పరీక్షకు రావాలని,ఫుల్ షర్ట్స్ కి అనుమతి లేదని, హాఫ్ హ్యాండ్ షర్ట్స్ మాత్రమే వేసుకోవాలి. ట్రాన్స్పరెంట్/పారదర్శకంగా ఉండే వాటర్ బాటిల్స్ కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. అడ్మిట్ కార్డ్ నందున్న సూచనలు పాటిస్తూ.. పరీక్ష కేంద్రాలకు సకాలంలో హాజరు కావాలని పోలీస్ కమిషనర్ అభ్యర్థులు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్ తో పాటు ఐటీ కోర్, కమ్యూనికేషన్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## పలువురు విలేకరులకు అభినందనలు

### యూత్ కాంగ్రెస్ నేత చల్లా శ్రీపాల్

**ప్రజాపక్షం/నెక్కొండ:** ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవంను పురస్కరించుకొని వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో పలువురు పత్రికా విలేకర్లను సోషల్ మీడియా ద్వారా అభినందిస్తూ వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు. నిజాన్ని నిశ్చయంగా నిస్వార్థంగా తమ కలం గళంతో ప్రజ కు తెలియజేసే క్రమంలో ఎన్నో ఒడిదిడుకులు ఎదుర్కొంటున్నారని యూత్ కాంగ్రెస్ నేత చల్లా శ్రీపాల్ అన్నారు. పత్రికా కు స్వేచ్ఛ లోపించినప్పుడు ప్రజాస్వామ్యానికి లోటుగానే ఉంటుందని క ం గలానికి స్వేచ్ఛ ఇచ్చిన నాడే అది నిర్భయంగా ప్రజలకు నిరంతరం సమాచారాన్ని అం దిస్తుం దని సామాజిక కార్యకర్త ఇదునూరి రమేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి టీపీసీసీ సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరి ప్రసాద్, రామ లింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు సంగని సూరయ్య, నియోజకవర్గ నాయకుడు న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, తదితరులు సోషల్ మీడియా ద్వారా, ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## జనగణన, కులగణన చరిత్రాత్మక నిర్ణయం

### బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్



**ప్రజాపక్షం/నర్సంపేట :** దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని కేంద్ర మంత్రి మండలి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమని బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అన్నారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జనగణన, కులగణన చేపడ తామని ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని, కులగణనతో దేశంలోని అన్నివర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కేంద్రం నిర్ణయానికి ప్రజలు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తుంటే, కాంగ్రెస్ మాత్రం ఈ విజయం తమదే అంటూ గొప్పులు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. 60 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ కులగణన ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే కులగణన, జనగణనలో ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఉండే భారతీయులందరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.

## ఉచిత సైన్స్ సమ్మర్ క్యాంప్ ప్రారంభం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉచిత సైన్స్ సమ్మర్ క్యాంప్స్ లో భాగంగా జేవీవీ వరంగల్ జిల్లా శాఖ ఆద్వర్యంలో నర్సంపేటలోని మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్‌లో సైన్స్ సమ్మర్ క్యాంపు శనివారం ఘనంగా ప్రారంభం కాగా, ప్రారంభ సమావేశానికి జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మోతె ఇంద్రసేనారెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథి ఎంఈవో కొర్రసారయ్య హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానంలో విద్యార్థులను తీర్చిదిద్ది, వారిని భావి భారత శాస్త్రవేత్తలుగా తయారు చేయడానికి జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న జ్ఞానాన్ని వెలికి తీసేందుకు ఎంతో ఉపయోగపతుందన్నారు.మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మోహన్ రావు, జన విజ్ఞాన వేదిక జనరల్ సెక్రెటరీ గుగులోతు సుధాకర్, పెండం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని కుర్మవాడకు చెందిన పర్శసాయి దీనపరిస్థితిని చూసి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని జిల్లా ఆర్టీఏ మెం బర్ చిలువేరు అభిగౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్, వార్డ్ అధ్యక్షులు సిద్దులు, నాయకులు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై తెలంగాణ గణపతి ఊరేగింపు




**ప్రజాపక్షం/కాజీపేట :** తెలంగాణ గణపతి కి జాతీయ రహదారిపై ఎక్కడ జరిగినటువంటి రీతిగా గజముపై గణనాధుని ఊరేగింపు కాజీపేట పట్టణములో ఘనంగా జరిగింది. తొలుత స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, పలు వ్యాపారవేత్తలు ధ్వజారోహణ చేసి గజారోహణ ఊరేగింపుని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయినవోలు రాధాకృష్ణ శర్మ, సాయి కృష్ణ శర్మ లు కర్పూర నారికేలా హారతి ఇచ్చి శోభాయాత్రను ప్రారంభించారు. కాజీపేట పట్టణ ప్రముఖులు, భక్తులు పలు వ్యాపారవేత్తలు దేవాలయ కార్యకర్తలు హుజురాబాద్ కూచిపూడి నాట్య బృందం తపస్వి డ్యాన్స్ అకాడమీ సీతారత్నం బృందం కోలాట ప్రదర్శన చేశారు. దేవాలయం నుండి కాజీపేట చౌరస్తా మీదుగా రెహమత్ నగర్ చౌరస్తా నుండి కాజీపేట మసీదు దగ్గర నుండి తిరిగి దేవాలయం వరకు గజానన శోభాయాత్ర నిర్వహించారు. ఊరేగింపు సమయంలో తమ ఇండ్ల ముందు వచ్చినటువంటి శ్వేతార్క గణపతి స్వామివారి ఉత్సవ మూర్తికి భక్తులు మహా మంగళ నీరాజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు మాదాసి కవిత, గంటా సీతమ్మ, నల్లెల ఉమారాణి, రేబెల్లి అరుణాదేవి, రేబెల్లి సుప్రజ, వెంకట నరసమ్మ, కృత నాగలక్ష్మి, తుల శ్రావణి, సుజాత, సింధూ మహేశ్వరి, భాగ్యలక్ష్మి, పిట్టల పద్మ, దూసెట్టి అనురాధ, తుమ్మ శ్రీనివాస్, చొక్కారపు శ్రీనివాస్, వెలిశెట్టి రఘు, ఎలుగూరి వేణుగోపాల్, శంకరయ్య, పిట్టల రమేష్, కమటల భాస్కరరావు, కమటాల స్వరూప్ చంద్, వెంకట సాయి తేజ, గౌతమ్ సాయిరాం, వరికోల్ సాయికుమార్, పాక పవన్ కుమార్, దేవాలయ సిబ్బంది మేనేజర్ లక్క రవి, అసిస్టెంట్ మేనేజర్ దుర్గం సుధీర్, పీఆర్వో మణిదీప్, గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొని గజారోహణ ఊరేగింపుని విజయవంతం చేశారు.

# గంజాయి బారిన పడుతున్న యువతా..మేలుకో..

కమలాపూర్ సిఐ హరికృష్ణ



**ప్రజాపక్షం/కమలాపూర్ :** గంజాయి, డ్రగ్స్, గుట్కా వంటి మత్తు పదార్థాల బారిన పడి యువత తన జీవితాలను నాశనం చేసుకుంటుందని, ఇప్పటికైనా యువత మేలుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కమలాపూర్ సిఐ హరికృష్ణ సూచించారు. జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గూడూరు గ్రామంలో పోలీస్ కళా బృందం వారిచే యువకులు గంజాయి, డ్రగ్స్, గుట్కా, మత్తు పదార్థాల అవగాహన కార్యక్రమాన్ని హాజరైనా కమలాపూర్ సిఐ హరికృష్ణ మాట్లాడుతూ... గంజాయి అమ్మిన, సేవించిన8712584473 మొబైల్ నెంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు. చదువు, రోడ్డు ప్రమాదాలు, బాల్యవివాహాలు, బాల కార్మికులు, డయల్ 100, సిసిటివి కెమెరాలు, వృద్ధాప్య దశలో తల్లిదండ్రులను, మూఢ నమ్మకాలపై మ్యాజిక్ షో, సామాజిక అంశాలపై పాటల ద్వారా వివరిస్తూ, సైబర్ క్రైమ్స్,, బెట్టింగ్ ఆప్స్ పై నాటిక ద్వారా ప్రదర్శన చేస్తూ 1930సైబర్ లైన్ నెంబర్ గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమానికి కానిస్టేబుల్స్ ఆఫీసర్స్, కళాబృందం ఇంచార్జీ ఉమెన్ ఏఎస్ఐ నాగమణి, సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పిసి పూల్ సింగ్, హెచ్‌జి ఎస్. శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ మండల యూత్ అధ్యక్షునిగా చారగొండ్ల శివ



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రానికి చెందిన చారగొండ శివ ఆర్యవైశ్య మహాసభ పాలకుర్తి మండల యూత్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు ఆర్యవైశ్య మహాసభ జిల్లా నాయకుల సమావేశంలో జిల్లా యూత్ అధ్యక్షుడు గజ్జి సంతోష్ చారగొండ్ల శివను ఏకగ్రీవంగా ప్రకటించారు.ఈ సందర్భంగా నూతనంగా యూత్ అధ్యక్షునిగా ఎన్నికైన చారగొండ్ల శివ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఆర్యవైశ్య యువజన సంఘాన్ని బలోపేతం చేస్తానని ఆయన అన్నారు.ఆర్యవైశ్య సంఘం సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. తనపై నమ్మకం, విశ్వాసంతో ఈ పదవి కట్టబెట్టిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అన్ని రంగాలలో అభివృద్ధి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఈరవెన్ను గ్రామాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డిల సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తున్నట్లు ఈరవెన్ను గ్రామ పార్టీ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్ తెలిపారు. శనివారం మండలంలోని ఈరవెన్ను గ్రామంలో చేపట్టే సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం సోమేశ్వర్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరక్టర్ గోనె అశోక్ రెడ్డి, నియోజకవర్గ యూత్ నాయకుడు గోనె మహేందర్‌రెడ్డి, గ్రామ యూత్ అధ్యక్షుడు రాంరెడ్డి, మల్లేష్ బాబు, ఎల్లస్వామి, లక్ష్మినారాయణ, నర్సిరెడ్డి, సోమన్న, పాల్గొన్నారు.

## జిల్లా సాధన కేసులో కోర్టుకు హాజరైన నేతలు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ జిల్లా సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారులపై ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం జరిగిందని, అయినప్పటికి జిల్లా సాధించుకోవడం జరిగిందని కానీ అక్రమ కేసులు మాత్రం తొలగించలేదని డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం కోర్టులో పేషీకి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, అరబిందో స్కూల్, ఏకశిల స్కూల్, ఎస్వీఆర్ స్కూల్స్ చైర్మన్స్ ప్రభాకర్‌రెడ్డి, ఉపేందర్, వీరేందర్, రాజకీయ పార్టీల నాయకులు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, రమేష్, సతీష్, దశమంత్‌రెడ్డి, రమేష్, రాజు, శ్రీనివాస్, బక్క శ్రీనివాస్, హరిశ్చంద్ర ప్రసాద్, తదితరులు కోర్టులో జడ్జి ముందు హాజరవడం జరిగింది. వీరికి సంఘీభావంగా కోర్టులో మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రెండు పరీక్ష కేంద్రాలలో నీట్ ఎగ్జామ్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** నేడు జరుగబోయే నీట్ 2025 పరీక్షకు జిల్లాలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని సిటి కో ఆర్డినేటర్ డాక్టర్ ఎ నర్సయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఏబీవీ డిగ్రీ కళాశాల,ఎంజేపీ పెంబర్తిని ఏర్పాటుచేశామన్నారు. ఏబీవీ కళాశాలలో 504 మంది విద్యార్థులు, 42 మంది ఇన్విజిలేటర్లు, ఎంజేపీ పెంబర్తిలో 78 మంది విద్యార్థులు 7 ఇన్విజిలేటర్లు నియమించామన్నారు. ఉదయం 11 గంటల నుంచి 1:30వరకు విద్యార్థులను అనుమతిస్తామన్నారు. ఇన్విజిలేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారి వెంట జీసీడీవో గౌసియాబేగం, చీఫ్ సూపరిండెంట్ రవీంద్ర నాయక్, లక్ష్మి అనురాధ, కరుణాకర్, తదితరులున్నారు.

## విద్యార్థినీలను అభినందించిన ఉపాధ్యాయురాలు



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని బండ్లగూడెం గ్రామంలోని గల, కస్తూర్బా గాంధీ పాఠశాలలో, పదవ తరగతి చదువుకున్నటువంటి, విద్యార్థినీలు 39 / 39 ఫలితాలు సాధించారు. 23 మంది విద్యార్థులు, 565 కు, 500 పై మార్కులను సాధించారు. అనంతరం, పాఠశాలలో, ఉపాధ్యాయులందరూ , విద్యార్థినులతో, కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పండ్లు, పంపిణీ చేసి,ఆనందాన్ని వెల్లి బుచ్చుకుంటూ, విద్యార్థినీలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం, కస్తూర్బా గాంధీ ప్రిన్సిపల్ అన్నపూర్ణ మాట్లాడుతూ, సమాజంలో, గుర్తింపు కోసం, బాగా చదువుకొని, తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల, పేరును నిలబెట్టేది, విద్యార్థులని, విద్యార్థులు రానున్న రోజులలో చదువుకొని గొప్ప స్థాయికి వెళ్లాలని, విద్యార్థులను, అభినందించారు. విద్యార్థులు, భక్తిశ్రద్ధలతో క్రమశిక్షణతో పాటు చదువుకొని, పాఠశాలకు మండల నీ మంచి గుర్తింపు విద్యార్థులు ఇచ్చారని ఆమె గర్వపడ్డారు. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయురాలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం




**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాదించిన తమ పాఠశాల విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కె శ్రీకాంత్ శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల నుండి మొత్తం 89 మంది విద్యార్థులకు 89 మంది పాసై 100శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. 562 మార్కులతో అభిజ్ఞ మొదటి స్థానం, 559 మార్కులతో శివాని రెండవస్థానం, 549 మార్కులతో తులసి, శిరీష మూడోస్థానంలో నిలిచారన్నారు. అలాగే ఈనెల 5వ తేదీనుంచి ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని తమ కళాశాలలో ఎలాంటి ఫీజు లేదని, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, స్కాలర్‌షిప్ అందిస్తామన్నారు. కావున ఈ అవకాశాన్ని 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సెస్సీ 2025 ఫలితాలలో కివి విద్యార్థుల హవా




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఇటీవల విడుదలైన ఎస్ఎస్సి ఫలితాలలో కివి పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించారు.పేంట్ కర్ లిఖిత 577, సల్ల వినూత్న 576, చిదురాల ప్రశాంత్ 576, సుంకరి సాయి అంజన్ 574,దొంత సంజన 572 మార్కులు సాధించగా 500 పైచిలుకు మార్కులు 33 మంది విద్యార్థులు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఆవరణలో అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ దాసి రజిని,అధ్యాపక బృందం మురళి, శాంతకుమారి, రమేష్, ఇంతియాజ్, రాకేష్, వెంకటేశ్వర్లు, శ్రీధర్ పాల్గొన్నారు.

## సిసి కెమెరాలతో ప్రజలకు భద్రత

కాజీపేట ఎసిపి తిరుమల్



**ప్రజాపక్షం/కమలాపూర్ :** ప్రధాన వీధుల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలకు ప్రత్యేక భద్రత ఏర్పడుతుందని కాజీపేట డివిజన్ ఏసిపి తిరుమల్ అన్నారు. కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామంలో కమలాపూర్ సిఐ హరికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను కాజీపేట ఏసిపి తిరుమల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. నేరాల నియంత్రణ కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత బానిసలు అవుతూ వారి జీవితాలతో పాటు కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో గ్రామ ప్రజలు వారి జీవనాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం




**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని కూనూరు గ్రామంలో బాల్ బ్యాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించారు. కూనూరు క్రీడా ప్రాంగణంలో బాలబాలికలకు బాల్ బ్యాడ్మింటన్ 15రోజుల శిక్షణ శిబిరం ప్రారంభోత్సవ సమావేశానికి వరంగల్ ఉమ్మడి జిల్లా అసోసియేషన్ కోశాధికారి కాటం రాజిరెడ్డి అధ్యక్షత వహించగా వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ఉపాధ్యక్షులు గాదెపాక అయోధ్య క్రీడలను ప్రారంభించడం జరిగింది. అనంతరం అయోధ్య మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణ శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్, కోశాధికారి రాజిరెడ్డి, నాయకులు శ్రీనివాస్, కేశవరెడ్డి, సుధాకర్, చందర్, అశోక్, రాకేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పక్షపాత ధోరణి వ్యవహరిస్తున్న జిల్లా అధికారి

### నెల రోజులు దాటిన గ్రామసభ జరపాక పోవడంలో అర్థం ఏమిటి?
### ఓవర్ లాప్ మా ఇసుక క్వారీలని ప్రారంభిస్తేనే అవు తుందా?
### కోమరం భీమ్ ఎస్టీ ఇసుక క్వారీ సభ్యులు



**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా మంగపేట మండలం రమణక్కపేటలో కొ మరం భీమ్ ఎస్టీ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్ట్ కోఆపరేటివ్ సొసైటీ ఒక్కటే ఉన్న ఎందుకు గ్రామ సభ జరపడం లేదని మా గ్రామ పంచాయతీలో గల ఇసుక క్వారీలకు వెంటనే గ్రామ సభ నిర్వహించాలని సోసైటీ సభ్యులు అందరం డిమాండ్ చేస్తున్నాం. గ్రామ సభ జరిపించమని సర్కులర్ జారీ చేసి నెల రోజులు దాటిన కూడా నేటి వరకు గ్రామ సభ జరపకుండా కాల యాపన చేయడం ఏమిటి గ్రామ సభ సఖాలంలో జరుప కుండ వర్షా కాలం వచ్చే వరకు సాగదీసి ఈ సంవత్సరం ఇటు ఆదివాసీ సొసైటీని సోసైటీ కుటుంబాలను అటు గ్రామాస్తులను ఆర్థికంగా దెబ్బతీయ్యాలనే ధోరణిలో కలెక్టర్ వ్యవహరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ గ్రామ సభలను వెంటనే జరిపించాలని మండల స్థాయి అధికారికి జిల్లా స్థాయి అధికారులు అదనపు కలెక్టర్లను జిల్లా కలెక్టర్ ను ఐటీడీఏ పీఓను కొమరం భీమ్ సొసైటీ సభ్యులు గ్రామస్తులముపలు మార్లు నిత్యము కలుస్తూ అభ్యర్థనలు చేసిన కూడా పట్టించుకో కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పొంతన లేని కల్లబొల్లి మాటలు చెబుతున్నారని ఏజెన్సీ గ్రామాలలో 1359 పస్లీ 1/59, 1/70 చట్టాలను కలెక్టర్ తుంగలోకి తొక్కి గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తూ పట్టా భూములలో ఇసుక మేటల తొలగింపు పేరూతో కలెక్ట ర్ తన ధన దాహోర్తిని తీర్చుకుంటున్నారని, గిరిజన సొసైటీలకు గ్రామసభ పెట్టమంటే ఓవర్ లాప్ అయినవి అని చెప్పే కలెక్టర్ నడి గోదావరిలో పట్టా భూముల ఇసుక మేటల తొలగింపు అనే నెపంతో గిరిజనేతర కాంట్రాక్టర్లకు పర్మిషన్ ఎలా ఇస్తున్నారని, ఇసుకమేటల తొలగింపు అంటే మళ్ళీ ఆ భూములను రైతులకు తిరిగి సాగులోకి రావాలి కానీ మన కలెక్టర్ పర్మిషన్ ఇచ్చిన ఏ ఒక్క పట్టా ల్యాండ్ కూడా తిరిగి సాగు భూమిలోకి రాదు. కలెక్టర్ సదరు కాంట్రక్టర్లకు ఎంతకు అమ్ముడుపోయాడో ఇట్టే అర్థమవుతుందని సదరు కలెక్టర్ పైన ఇంటిలిజెన్స్ వాళ్లతో కూడా విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, తక్షణ మే మా రమణక్కపేట లో పేసా గ్రామ సభ జరిపించి మా కొమరం భీమ్ సొసైటీ గ్రామ ప్రజలు ఆర్థి కంగా ఎదుగుటకు సహకరిం చాలని కోరుతున్నామని, లేని వెడల పై కోర్టు ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సి ద్ధంగా ఉన్నామని, ఆదివాసీ సంఘాలు, స్థానిక వివిధ రాజకీయ పార్టీలు మద్దతుగా నిలవాలని కోరుకుంటున్నామని అన్నారు.

## ఘనంగా కాకులమర్రి పుట్టినరోజు వేడుకలు



**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు(నర్సింహారావు) పుట్టినరోజు సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో శివాలయంలో కాకులమర్రి లక్ష్మణ్ బాబు పేరు మీద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కస్తూరిబాయి వృద్ధాశ్రయంలో కేక్ కట్ చేసి పండ్లు స్వీట్ పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు తాటి కృష్ణ సహకార సంఘం చైర్మన్ తోట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్ మండల సీనియర్ నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య వాలీబాబా, తడూరి రఘు మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం మేడారం మాజీ ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ చిలకమర్రి రాజేందర్, పాక్స్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్ పాక్స్ డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధన లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బిసి మేలుకొలుపు యాత్రను విజయవంతం చేయాలి



### మే 5 నుంచి రాష్ట్రవ్యాప్త యాత్రకు సన్నాహక సమావేశం
### బిసి అజాది ఫడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ , జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న బీసీ మేలుకొలుపు యాత్రను విజయవంతం చేయాలని బీసీ ఆజాది ఫడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్ పిలుపునిచ్చారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మే 5 నుంచి రాష్ట్రవ్యాప్త యాత్రకు సన్నాహక సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ, ఈ నెల 5 నుంచి ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి నుంచి బీసీల విముక్తి కోసం దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని, తెలంగాణలో 42 రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని, 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బీసీ ఆజాది ఫడరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న బీసీ మేలుకోలుపు యాత్రను విజయవంతం చేయాలని సూచించారు. బీసీల హక్కుల కోసం, బీసీల విముక్తి కోసం బీసీలు సంఘటితమై పోరాటం చేయాలని, బీసీల హక్కుల కోసం ఎంతటి పోరాటానికైన సిద్ధమని అన్నారు. గతంలో వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో కుల గణన కోసం అమరణ నిరాహార దీక్ష చేసీ ప్రాణాలకు తెగించి పోరాటం చేసి కుల గణన సాధించామని అదేవిధంగా ఢిల్లీలో బీసీ ఆజాది ఆధ్వర్యంలో దేశవ్యాప్త కుల గణన కోసం పోరాటం చేసి సాధించామని, అలాగే దేశ వ్యాప్త పోరాటం కోసం అన్ని పార్టీల మద్దతును కూడగడుతున్నామని, దేశవ్యాప్తంగా ప్రజల మద్దతుతో బీసీల పోరాటాన్ని బలోపేతం చేస్తామని తద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి బీసీలకు ఆజాదిని సాధిస్తామని బీసీ కులగణన సాధిస్తామని, స్వతంత్ర భారత దేశంలో నిరాదరణకు గురవుతున్న బీసీల హక్కులను సాధించడానికి తమ పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చిలుక సమ్మయ్య, టేకుమట్ల అధ్యక్షులు, ఉమర్ అలీ బీసీ ఆజాది నాయకులు, బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను విమర్శించడం సరికాదు



**ప్రజాపక్షం/మంగపేట:** మండలం లోని గొల్లగూడెంలో ఇసుక క్వారీ నిర్వహణ కోసం పెసా గ్రామ సభ ఏర్పాటు విషయంపై రమణక్కపేట గ్రామానికి చెందిన కొంతమంది బీఆర్ఎస్ నాయకులు జిల్లా కలెక్టర్ ను విమర్శించడం సరికాదని రెండు ఊర్ల మధ్య వున్నా గొడవను కలెక్టర్ విచారణ చేపిస్తాను అని రమనక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం మండలంలోని రమణక్కపేట ఏర్పాటు చేసిన విలేఖలు సమావేశంలో ఆ గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సాంబశివారావు మాట్లాడుతూ, భూభారతి, అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలన, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఇందిరమ్మ ఇండ్లు తదితర కార్యక్రమాలపై అధికారులు ఉంటే కావాలనే కలెక్టర్ పై బురద చల్లడం సరికాదన్నారు. ప్రజా సంక్షేమం, జిల్లా అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి సీతక్కకు ప్రజల్లో మరింత ఆదరణ వస్తుంటే ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు కావాలనే మంత్రి సీతక్కపై కూడా పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ పై ఆరోపణ చేసే వారు తమ స్థాయి ఏంటో తెలుసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ పై, మంత్రి సీతక్క పై ఆరోపణ చేసిన బీఆర్ఎస్ నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవు

### ఎస్ఐ సృజన్ కుమార్



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఎస్ఐ సృజన్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని నీర్మాలలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండడంతో ట్రాక్టర్ డ్రైవర్ కొప్పుల బిక్షపతిని, ట్రాక్టర్‌ను సీజ్‌చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హెడ్ కానిస్టేబుల్, సదయ్య, అశోక్ ఉన్నారు.

## విద్యార్థులకు సన్మానం



**ప్రజాపక్షం/దేవరుప్పుల:**మండల కేంద్రంలోని శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో ఎస్ఎస్‌సీ 2025 ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరెస్పాం డెంట్ తోటకూరి పాండుకృష్ణ శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పాండు కృష్ణ మాట్లాడుతూ పది ఫలితాలలో సిద్దార్థ 570, అక్షయ 557 మార్కులను సాధించి ప్రభంజనం సృషించారన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తోటకూరి స్వప్న, ఉపాధ్యాయబృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వెయ్యి స్తంభాల ఆలయం పరిసరాల పరిశీలన

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వెయ్యి స్తంభాల ఆలయం చుట్టూ ఉన్న పరిసరాలను వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పరిశీలించిన అధికారులకు తగు సూచనలు చేశారు. వేసవి సెలవుల వల్ల ఆలయానికి వచ్చే భక్తులు, పర్యాటకుల సంఖ్య బాగా పెరుగుతున్న దృష్ట్యా ఆలయ వెలుపల అభివృద్ధి కోసం, పరిసరాల పరిశీలనలో బాగంగా ఆలయం చుట్టు పక్కల మౌలిక సదుపాయాలు, పర్యాటకులకు, భక్తులకు సులభంగా అందుబాటులో ఉండేలా కుడా చైర్మన్ దృష్టి సారించారు. ఆలయం చుట్టుపక్కల ఉన్న స్థలం, దాని పరిసరాలు, ఇతర మౌలిక సదుపాయాలు, కుడా గార్డెన్ ఎలా ఉన్నాయో పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీం రావుతో కలిసి శనివారం పరిశీలించారు. పరిసరాల పరిశీలన ఆధారంగా, అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని అందులో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పర్యాటకుల కోసం సులభమైన మార్గాలు, భద్రతా చర్యలు, ఆలయం చుట్టు పక్కల ప్రాంతం అందంగా, ఆకర్షణీయంగా కనిపించేలా చూడటం తదితర అంశాలపై దృష్టి సారించాలని అన్నారు.

## కాలం చెల్లిన ఐస్‌క్రీం ఉత్పత్తులపై టాస్క్‌ఫోర్స్ కొరడా

(మొదటిపేజీ తరువాయి)

పాటించకుండా, తయారీ, గడువు తేదీలు ముద్రించకుండా అమ్మకానికి సిద్ధంగా పాడై ఉన్న దాదాపు మూడు రకాల సుమారు రూ. 48 వేల విలవైన ఐస్‌క్రీం ఉత్పత్తులు స్వాధీనం చేసుకొని షాపు ఓనర్ గోలి కుమారస్వామిని ప్రాపర్టీతో పాటు తదుపరి చర్యల నిమిత్తం ఫుడ్ సేఫ్టీ అధికారికి అప్పగించినట్లు తెలిపారు.

**వ్యాపారస్థులకు హెచ్చరిక..** ఆహార భద్రత విషయంలో అపరిశుభ్రంగా, కాలం చెల్లిన ఆహార పదార్థాలు విక్రయించిన, నిబంధనలు ఉల్లంగించిన వ్యాపారులపై చర్యలు తప్పవన్నారు. ప్రముఖ బ్రాండ్‌లను మార్పు చేసి విక్రయాలు చేస్తున్న నకిలీ వస్తువులపై నిఘా ఉంచామన్నారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయిస్తే ఫుడ్ సేఫ్టీ, స్టాండర్ట్ యాక్ట్ 2006, 2011 రూల్స్, రెగ్యులేషన్స్ ప్రకారం నిబంధనలు పాటించని ఫుడ్ సేఫ్టీ శాఖ సాయంతో వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం. ఈ దాడిలో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రంజీత్‌కుమార్, ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్ వేణుగోపాల్‌టాస్క్‌ఫోర్స్,కానిస్టేబుల్‌అబ్దుల్‌పాషా, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని గ్రామాల్లో భూ భారతి సదస్సులు

## కలెక్టర్ క్రాంతి వల్లూరు

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** కొండాపూర్ మండలంలోని ప్రతి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. జిల్లాలో భూ భారతి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన కొండాపూర్ మండలంలోని ప్రతి గ్రామంలో భూ భారతి ,గ్రామ రెవెన్యూ సదస్సులు పకడ్బందీగా నిర్వహించి భూ సమస్యలను శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ మాధురి ఆర్‌డిఓలు తహసీల్దార్లు, ఆర్ఐలతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ కొండాపూర్ మండలంలో ఈ నెల 5వ తేది నుండి 19 తేది వరకు 23 గ్రామాలలో గ్రామ స్థాయిలో భూ భారతి రెవెన్యూ సదస్సులు పకడ్బందీగా నిర్వహించాలని గ్రామాల్లో భూ సమస్యలు శాశ్వితంగా పరిష్కరించాలన్నారు. గ్రామ భూ భారతి రెవెన్యూ సదస్సులలో అధికారులు టీంలుగా ఏర్పడి టీం వర్క్ చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సదస్సులు గ్రామాల్లో ఉదయం 9నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించాలని సదస్సు నిర్వహించే అధికారులకు స్టేషనరీ ,కంప్యూటర్స్ లు అందించాలని ఈ రెవెన్యూ సదస్సులో 3 హెల్ప్ డెస్కలు ఏర్పాటు చేసి హెల్ప్ డెస్కలలో సీనియర్ లేదా జూనియర్ అసిస్టెంట్లను నియమించాలన్నారు. ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను ,ఒక తహసీల్దార్‌ను ఎ,ఎంపిడిఓ, ఎంపిఓల డెస్క్ లు తప్పని సరి ఉండాలన్నారు. ఇందరిమ్మ,ఇండ్లు , త్రాగునీరు ఇతర సమస్యలపై కూడా ఒక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో టామ్ టామ్ వేసి విస్తృత ప్రచారం చేసి భూ భారతి రెవెన్యూ సదస్సులలో ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. రెవెన్యూ చట్టం పై అధికారులు అవగాహన కల్గి ఉండాలన్నారు. భూ. సమస్యలపై దరఖాస్తు చేసుకోవడానికి వచ్చే వారి నుంచి దరఖాస్తులు పత్రాలు అందజేసి క్షుణ్ణంగా పరిశీలించి జాగ్రత్తగా హెల్ప్ డెస్క్ లో ఉన్న వారు మాత్రమే దరఖాస్తులను నింపాలన్నారు. ప్రజలు వారి భూ సంబందిత సమస్యలతో వచ్చినప్పుడు భూ పత్రాల జిరాక్స్ తీసుకొని సదస్సులో హాజరుకావాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యలను తెలుసుకొని ఆ ఆ మండలాల్లో ,గ్రామాల్లో ఉన్న సర్వే నంబర్ కు ఆయా సమస్యకు ఒక కోడ్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి భూ సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి జాగ్రత్తగా రికార్డు చేయాలన్నారు.





ప్రతి భూ సమస్యను క్షేత్ర స్థాయిలో తనికి చేసి పరిష్కరించాలని పేర్కొన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో ప్రజలకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా టెంట్, త్రాగునీరు ,సైన్ బోర్డులు ప్లెక్సీలు ,మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి ,డిఆర్ఓ పద్మజరాణి, సంగారెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి, తహసీల్దార్, అశోక్, రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్వీఎం ఆస్పత్రిలో... అరుదైన కంటి శస్త్ర చికిత్స విజయవంతం

**ప్రజాపక్షం/గజ్వేల్:** సిద్దిపేట జిల్లా లక్ష్మక్క పల్లి, ఆర్వీఎం ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతమైంది. ఈ మేరకు ఆర్వీఎం ఆసుపత్రి, మెడికల్ కళాశాల సీఈవో దేవరకొండ శ్రీనివాసరావు శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. తమ ఆసుపత్రిలోని అపారమైన అనుభవం, నిష్ణాతులైన వైద్యులచే ఎన్నో క్లిష్టమైన ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేయగా, ఆసుపత్రిలో ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఘనపూర్ మండలం, బసవరాజ్ పల్లి గ్రామానికి చెందిన కట్ల సమ్మయ్య (75) కు ఎన్నో ఏళ్లుగా ంకడ్లు కనిపించకపోవడం, గుడ్డివాడిగా మారడంతో అతని కుటుంబ సభ్యులు తమ ఆర్వీఎం ఆసుపత్రిలో చేర్పించారు. దీంతో సమస్య పరిష్కారానికి అధునాతనమైన కంటి వైద్యం అందించి అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి ఆతని కంటికి కర్నియల్ అల్సర్ ఉన్నట్లుగా గుర్తించారు. ఈ క్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ నర్సయ్య, డాక్టర్ కపిల్ , ఇతర వైద్య బృందం గంటకు పైగా శ్రమించి కర్నియల్ అల్సర్ ను పూర్తిగా తొలగించడంతోపాటు కృత్రిమ కంటి గుడ్డును అమర్చారు. కాగా ఆపరేషన్ విజయవంతం కావడంతో రోగి కుటుంబ సభ్యులు, మిత్రులు, గ్రామ పెద్దలు ఆస్పత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో శస్త్ర చికిత్సలు చేసిన కంటి వైద్యులు డాక్టర్ నర్సయ్య, డాక్టర్ కపిల్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**ప్రజాపక్షం/మమాదేవపూర్:** అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ బాద్యులు కుమ్మరి రాజ్ కుమార్ డిమాండ్ చేసారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధాకారికి వినతి పత్రాన్ని అందించారు. గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మండలంలోని రైతులకు అపార నష్టం వాటిల్లిందని వెటనే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. పంట నష్ట జరిగిన వాటికి నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేసామని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## పోలీస్ కళా బృందంతో ప్రజలకు కనువిప్పు కార్యక్రమం

**ప్రజాపక్షం/కొహెడ:** పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమం కొహెడ పోలీసు స్టేషన్ పరిధిలోని కూరెల్ల గ్రామంలో శుక్రవారం రాత్రి నిర్వహించారు.ఈ సందర్భంగా కొహెడ ఎస్ఐ అభిలాష్ మాట్లాడుతూ మంత్రాలు తంత్రాలు అంటూ మూఢనమ్మకాలు నమ్మవద్దని, రోడ్డు యాక్సిడెంట్ పై, ట్రాఫిక్ నిబంధనల గురించి, మహిళా చట్టాలపై, మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలు, కుటుంబ కలహాలు గురించి, పేకాట ఆడుట వలన కుటుంబంలో జరుగుతున్న పరిణామాలను, వరకట్నం వలన జరుగుతున్న సంఘటనల గురించి, ఆన్లైన్ గేమ్స్ వల్ల నష్టాలను, బెట్టింగ్ గురించి, సీసీ కెమేరాల ఏర్పాటు గురించి, మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మి అకౌంట్ డీటెయిల్స్ గుర్తు తెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దని, ఏదైనా సైబర్ నేరం జరిగితే



వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్య చేసుకొని జీవితం నాశనం చేసుకోవద్దని, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తల్లిదండ్రులు వారి పిల్లలకు బాధ్యత నేర్పించాలని ప్రజలను కోరారు.సిద్దిపేట పోలీస్ కళాబృందం, సాంస్కృతిక సారధి కళాకారులు బాలు, రాజు, తిరుమల తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శంకర్ బాబు, సౌమ్య, భాస్కర్, అరుణ, నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 5న ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

**ప్రజాపక్షం/శివ్వంపేట:** మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామంలో ఈ నెల 5వ తేదిన ఉదయం 11గంటలకు ఛత్రపతి శివాజి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుందని విగ్రహనిర్వహకులు బండారి గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతజాతి ముద్దుబిడ్డ వీరత్వం పరాక్రమాన్ని ప్రతీకగా భావించే శత్రువుల గుండెల్లో వణుకు పుట్టించి



తన సామ్రాజ్యాన్ని విస్తరింపజేసి మొగల్‌సామ్రాజ్యాన్ని నెలకొల్పిన గొప్ప యోధుడు ఛత్రపతి శివాజి అని గుర్తుచేశారు. అదేవిధంగా తన పుట్టిన రోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర సాంస్కృతిక రాష్ట్ర అధ్యక్షురాలు వెన్నెల, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్‌పర్సన్ బక్కి వెంకటయ్య, ప్రొఫెసర్ కాశీం, జిల్లా గ్రంధాలయ ఛైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి, జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్టు తెలిపారు. ప్రతీ ఒక్కరు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బండారి గంగాధర్ కోరారు.

## పురుమల్ల పొన్నంపై అనుచిత వ్యాక్యలు మానుకో

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ మంత్రి పొన్నం ప్రభకర్‌పై అనుచిత విమర్శలు మానుకోవాలని హుస్నాబాద్ కాంగ్రెస్ నాయకులు తీవ్రస్థాయిలో మండ్డిపడ్డారు. దీనితో అధికార కాంగ్రెస్ స్వంత పార్టీలో విభేదాలు భగ్గుమని విభేదాలు బయటపడ్డాయి . శనివారం హుస్నాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకలు సిద్దిపేట జిల్లా గ్రంధాల చైర్మెన్ కేడం లింగమూర్తి స్థానిక నాయకులతో కలసి ఏర్పటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ అధికార పార్టీ లో ఉండి సొంత పార్టీ నాయకులపై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కరీంనగర్ నుంచి మూడు సార్లు ఓటమి చవిచూసిన పొన్నం ప్రభకర్ ను హుస్నాబాద్ ప్రాంత ప్రజలు అదరించి గెలిపించారని అభివృద్ధిలో హుస్నాబాద్‌ను ముందుకు నడిపిస్తు ఇంజనీర్ కాలేజి తీసుకువస్తే ఓర్వలేక స్వంత పార్టీ నాయకలే విమర్శలు చేస్తుంటే వీరిని ఎమని అనాలో అర్థం కాడం లేదని త్రీవ స్థాయిలో మండ్డిపడ్డారు. మంత్రి పొన్నం ప్రభకర్ బిసి మరియు రవాణశాఖ మంత్రిగా హుస్నాబాద్ నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అక్రోశంతో విమర్శస్తే ఊరకునేదిలేదని హెచ్చరించారు. గత పదేళ్ల క్రితం బిఆర్ పార్టీ అధికారలో ఉన్నపుడు హుస్నాబాద్‌ను కరీంనగర్ జిల్లా నుంచి విడదీసి స్దిద్దిపేటలో కలిపి నప్పుడు ఏ ఓక్కరు నోరుమెదపలేదని అప్పుడు ఈ ప్రాంత ప్రజలు గుర్తుకురాలేదని ప్రశించారు. ఇప్పుడు శాతవాహన ఇంజీరింగ్ కాలేజి నుండి హుస్నాబాద్‌కు ఇంజనీరింగ్ కాలేజి వస్తే ఎందకు ఇంత అక్కసు వెల్లకక్కుతున్నారో చెప్పాలని కొరారు. హుస్నాబాద్ అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలను కుపుకుని పురుమల్ల శ్రీనివాస్ పై పి సి సి,ఎ ఐ సిసికి పిర్యాదు చెస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రవిందర్, పద్మ, హసన్, స్వర్ణలత సత్యానారయణ, బాల్‌రాజు, భిక్య, సరోజన, రవిందర్, దండి లక్ష్మి తో పాటు పొనాయకులు పాల్గోన్నారు.

## పేద ప్రజలకు అండగా రేవంత్ ప్రభుత్వం



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** పేద ప్రజలకు ఆపద సమయంలో రేవంత్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని టిపిసిసి మెంబర్ దరిపల్లి చంద్రం అన్నారు. శనివారం ఆయన సిద్దిపేటకు చెందిన కామ మహేందర్ కుమారుడికి 4లక్షల ఎల్‌ఒసిని ప్రభుత్వం తరుపున అందజేశారు. కామ మహేందర్ కుమారుడు అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పోందుతున్నారు. మహేందర్ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ దరిపల్లి చంద్రంను సంప్రదించగా వెంటనే మంత్రి సహాయంతో 4లక్షల ఎల్‌ఒసిని అతనికి అందజేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి,చంద్రంకు కృతజ్ఞతలు తెలిపారు.

## భూ భారతి పైలెట్ ప్రాజెక్టుకు ఎంపికైన కొండాపూర్



**ప్రజాపక్షం/కొండాపూర్:** భూ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం భూ భారతిని ఏర్పాటు చేసింది. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైనట్లు తహసీల్దార్ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సంబందిత సమస్యలు పరిష్కరించేందుకు భూ భారతి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ నెల ఐదవ తేది ఉదయం 9 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు మండలంలోని వివిద గ్రామస్థాయి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రైతులు దరఖాస్తులు స్వీకరించి అట్టి దరఖాస్తులను పరిశీలించి భూ భారతి యాక్ట్ 2025 ప్రకారం సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ నెల ఐదవ తేది నుండి గ్రామాల వారీగా షెడ్యులు ప్రకటించారు. 5వ తేది తొగర్‌పల్లి ,అలియాబాద్, 6వ తేది గారకూర్తి ,గిర్మాపూర్, 7వ తేది గోపులారం, హరిదాస్‌పూర్, 8వ తేది తేర్పోల్ ,మాచేపల్లి, 9 వతేది గడిమల్కాపూర్ ,గొల్లపల్లి, 12వ తేది, మునిదేవునిపల్లి , గుంతపల్లి, 13 వతేది సి.హెచ్ కోనాపూర్, గంగారం, 14 వతేది మన్సాన్‌పల్లి, మహ్మదాపూర్, 15 తేది సైదాపూర్, మారేపల్లి, 16వ తేది కొండాపూర్, అనంతసాగర్, 17 వతేది కుతుబ్‌షాహి పేట్, మల్లెపల్లి , 19 తేది మల్కాపూర్, ఈ అవగాహన సదస్సులకు రెవెన్యూ అధికారులు హాజరై రైతుల యొక్క భూ సమస్యలను పరిష్కరిస్తారని ఈ ప్రకారంగా గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తారని కొండాపూర్ తహసీల్దార్ బి. అశోక్ తెలిపారు. ఈ భూ సమస్యల పరిష్కారానికై 1. పట్టాదారు పాత పుస్తకము, 2 కొత్తపాస్‌పుస్తకము, 3 రిజిస్ట్రేషన్ డాక్యూమెంట్, 4, కోర్టు ఉత్తర్వులు, 5.ఆదార్ కార్డు, 6 భూమికి సంబందించిన ఏ పత్రాలున్న వాటి జిరాక్స్ కాపీలను దరఖాస్తుతో జతపరచవలెనని తహసీల్దారు కోరారు. ఈ అవకాశాన్ని రైతులందరు సద్వినియోగం చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

## భూ భారతిలో పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక..

**ప్రజాపక్షం/కుంటాల:**భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ కింద కుంటాల మండల ఎంపికైనటు తహశీల్దార్ కమల్ సింగ్ తెలిపారు.ఈ నెల 5 నుండి 12 వరకు అన్ని గ్రామాల్లో భూ భారతి సదస్సులు ఏర్పాటు చేసి భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.గ్రామాల్లో దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న భూ సమస్యలు పరిష్కరించు కోవాలని తెలిపారు.మండలంలోని రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్లపై బిజెపి నాయకుల ఫిర్యాదు..



**ప్రజాపక్షం/లోకేశ్వరం:**రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఎంపిక చేయబడిన ఇందిరమ్మ కమిటీలు,లబ్ధిదారుల యొక్క ఎంపికపై ఎంపిడిఒ ఫిర్యాదు నిరుపేద అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు దక్కాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండల బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం,కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు రాజ్యాంగంలోని 73,74 వ అధికరణలకు,పంచాయతీరాజ్ చట్టం యొక్క నియమ నిబంధనలను పట్టించుకోకుండా రాజ్యాంగ విలువలను విస్మరిస్తూ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో సంయుక్తంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీని పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఎలాంటి సమావేశాలు నిర్వహించకుండానే కమిటీని తయారు చేయడం జరిగింది.అదేవిధంగా రాజ్యాంగం 73.74వ సవరణ ఆధారంగా గ్రామపంచాయతీ సమావేశం ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారులను ఎంపిక చేయవలసి ఉండగా సెలక్షన్ విరుద్ధంగా చేస్తున్నారని అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు బొడికే సాయన్న,చిన్నారావు,మెండె శ్రీధర్,మాజీ ఎంపిటిసి జై సాగర్ రావు,అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ భూమేష్, సునీల్, శ్రీకాంత్ గౌడ్,ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం..

**ప్రజాపక్షం/లోకేశ్వరం :**లోకేశ్వరం మండలంలోని భగత్ సింగ్ చౌరస్తాలో బిజెపి నాయకులు సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సాయన్న జాయింట్ కన్వీనర్ సుమన్ మండల నాయకులు మెండే శ్రీధర్,చిన్నరావు లు మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణ సందర్భంగా కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో పాలాభిషేకం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. జనా భా లెక్కలు కులగణన నిర్ణయం తీసుకోవ డం చరిత్రత్మకమని తెలియజేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జై నగర్ రావు నా యకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నా రు.

## కోటార్మూర్ గ్రామం విడిసి బహిష్కరణ చేయదు.. ప్రోత్సహించదు..

విడిసి సభ్యుల వెల్లడి



**ప్రజాపక్షం/ఆర్మూర్ :**కోటార్మూర్ గ్రామాభివృద్ధి కమిటి గంగపుత్ర సంఘం సభ్యులను బహిష్కరించినట్టు వస్తున్న వార్తలు అవాస్తవమని కోటార్మూర్ గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు శనివారం గ్రామాభివృద్ధి కమిటి భవనంలో కోశాధికారి మామిడి ఏలియారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆ ర్మూర్ మునిసిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో మాట్లాడారు. కోటార్మూర్ గ్రామాభివృద్ధి క మిటి ఎవరిని బహిష్కరణ చేయలేదు. తమ విడిసి ఇప్పటికి ఎప్పటికి బహిష్కరణ చేయదు, ప్రోత్సహించదు, పూర్తిగా వ్యతిరేకమని, ఇటువంటి వాటికి దూరంగా ఉంటుందని స్పష్టం చేశారు. బహిష్కరణపై వచ్చిన వార్తలను ఖండిస్తున్నామన్నారు. గంగపుత్ర సంఘం వారు వారికి వారే విడిసి నుంచి బయట ఉన్నారని, దాన్ని రాద్ధాంతం చేసి గ్రామాభివృద్ధి కమిటిని అభాసుపాలు చేయొద్దని వారు విజ్ఞప్తి చేశారు. బావి అడుగు సర్వే నెంబరు 227 కోటార్మూర్ ఆరవ వార్డులో భూ కబ్జా అని వస్తున్న వార్తలు కూడా అవాస్తవమేనని స్వర్గీయ పొద్దుటూరు రవిందర్‌రెడ్డికి సంబంధించిన భూమిని వారు లేని సమయంలో ఆ భూమి కోసం రాద్ధాంతం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఆ సర్వే నెంబర్లో ఎలాంటి కబ్జాకు గురికాలేదని వారు కొట్టిపారేశారు. కార్యక్రమంలో విడిసి అద్యక్షుడు డిష్ గంగాధర్, కార్యదర్శి శ్రీధర్ గౌడ్, విడిసి సభ్యులు అచ్యుత్, పెద్ద నారాయణ, గైని గంగాధర్, లింబాగౌడ్, నాగరాములు, శేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం మానవ విజ్ఞాన సంపదకు నిలయం

**ప్రజాపక్షం/తిర్యాణి :**గ్రంథాలయం మానవ విజ్ఞాన సంపదకు నిలయమని ఆసిఫాబాద్ ఎఎస్‌పి చిత్తరంజన్ పేర్కొన్నారు. శనివారం తిర్యాణి మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ భవనంలో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయ ప్రారంభోత్సవానికి ఎఎస్‌పి చిత్తరంజన్ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక యువతీయువకుల చేతుల మీదుగా ఆయన గ్రంథాలయాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా ఎస్‌పి డివి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పాత పోలీస్ స్టేషన్ భవనానికి మరమ్మతులు చేపట్టి ఫర్నిచర్, పుస్తకాలు ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి వసతి, మూత్రశాలలు, మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేసి గ్రంథాలయంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ గ్రంథాలయంలో పోటీ పరీక్షల కోసం అవసరమైన పుస్తకాలు, వ్యక్తిత్వ వికాసం, దేశభక్తి, నైతికత, ప్రేరణాత్మక రచనలు అందుబాటులో ఉంచబడ్డాయని, ఆదివాసీ విద్యార్థులు, యువత ఉన్నత చదువులు అభ్యసించి ఉద్యోగ అవకాశాల్లో మెరుగుపడాలనే సదుద్దేశంతో పాత పోలీస్ స్టేషన్‌ను గ్రంథాలయంగా మార్చడం జరిగిందని అన్నారు. పుస్తకాలను ప్రేమిస్తేనే ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతామని, పోలీస్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ గ్రంథాలయం ఏర్పాటులో కృషి చేసిన సిఐ బుద్దె స్వామి, ఎస్ఐ శ్రీకాంత్, పోలీస్ సిబ్బందిని, స్థానికులను ఎఎస్‌పి అభినందించారు. అనంతరం సిఐ బుద్దె స్వామి, ఎస్ఐ శ్రీకాంత్‌లు మాట్లాడుతూ, తిర్యాణిలో యువతను మార్గనిర్దేశం చేయాలంటే చదువే ప్రధాన మార్గమని, ఈ లైబ్రరీ ఒక శాంతి సందేశంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు, విద్యార్థులు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వాహనాలను అనుమతించాలని వినతి



**ప్రజాపక్షం/ జన్నారం :**ముంబయి నుండి నిర్మల్ మీదుగా ఖానాపూర్ వరకు ఉన్న జాతీయ రహదారిని కడెం, జన్నారం, దండేపల్లి మీదుగా లక్షెట్టిపేట వరకు పొడిగించాలని ఆదిలాబాద్ ఎంపి గొడెం నగేష్‌ను జన్నారం మండల అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు. అలాగే, జన్నారం మీదుగా భారీ వాహనాల రాకపోకలను అనుమతించాలని, జన్నారం మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదిలాబాద్ ఎంపి గెడం నగేష్, ఖానాపూర్ ఎంఎల్‌ఎ బొజ్జు పటేల్‌లను కలిసి జన్నారం మండలానికి సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల మంజూరు కోసం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జన్నారం అభివృద్ధి కమిటీ కన్వీనర్ శ్రీరాముల కొండయ్య, కో కన్వీనర్ కోడూరి చంద్రయ్య, బిసి సంఘం అధ్యక్షులు గూడ అశోక్, పెరక సంఘం అధ్యక్షులు ఎంబడి సత్తన్న, శ్రీనివాస్ రావు, ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు షబ్బీర్ పాషా, మైనారిటీ నాయకులు షేక్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/తాండూర్ :**తాండూరు మండల ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో రేచిని గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ సుబ్బ దత్తుమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకుంటే పూర్తి మద్దతు ధర లభిస్తుందని, రైతులు తమ పంటను దళారులకు అమ్మి నష్టపోవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి. ఈసా, మాజీ ఎంపిపి సిరంగి శంకర్, సొలిగామ బానయ్య, మాజీ ఎంపిటిసి మొగిలి శంకర్, ఎఇఒ ధనలక్ష్మి, ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్లు పుల్గం తిరుపతి, కేశెట్టి సంతోష్, దేవరకొండ రాజయ్య, మాసాడి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు షేక్ అహ్మద్, భాస్కర్ గౌడ్, సహకార సంఘం సీఈఓ శ్రీనివాస్, సిబ్బంది అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

ఎంఇఒ వాసాల ప్రభాకర్




**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కాగజ్‌నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ అన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం జడ్‌పిఎస్ఎస్ చింతగూడ పాఠశాలలో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపును ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ కాగజ్‌నగర్ మండలంలో 10 ఉన్నత పాటశాలల్లో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు తరగతులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. వేసవి సెలవులు వృధా కాకుండా విద్యార్థులకు సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు కొత్త నైపుణ్యాలను నేర్చుకునేందుకు ఈ శిబిరాలు ఉపయోగపతాయని అన్నారు. 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు ఈనెల 1 నుంచి 15వ తేదీ వరకు ప్రతీ రోజు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు క్యాంపు తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కుసుమ సుధాకర్, కరాటే మాస్టర్ దేవయ్య, ఉపాధ్యాయులు బడుగు శ్రీనివాస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కుంటాల బిజెపిలో లుకలుకలు..

..అధ్యక్షుడి నియామకంతో బయటపడ్డ విభేదాలు..

**ప్రజాపక్షం/కంటాల:**కుంటాల మండల బిజెపి నూతన అధ్యక్షుడి నియామకం పార్టీలో కాక రేపింది.కార్యకర్తల మనోభావాలను దెబ్బ తీసే విధంగా సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తున్న క్రియాశీల పార్టీ శ్రేణులను సంప్రదించకుండా ఏకపక్షంగా పార్టీ మండల అధ్యక్షుడిగా బాధ్యతలను కట్టబెట్టడంపై విభేదాలు ఒక్క సారిగా భగ్గుమన్నాయి.పార్టీలో కొత్తగా చేరిన వారికి కీలక పదవులు అప్పజెప్పడం పట్ల సీనియర్లు అధిష్టానం తీరుపై భగ్గుమంటున్నారు.ఈ నేపథ్యంలో పార్టీని వదిలేందుకు పలువురు సిద్ధపడుతుండగా మరికొందరు తమ పార్టీ పదవులకు రాజీనామా చేయడం కలకలం రేపుతుంది.ఎమ్మెల్యే రామారావు పటేల్ తీరుపై స్వంత పార్టీలోనే అసమ్మతి సెగలు నివ్వురు గప్పిననిప్పులా విభేదాలు పొడసు పుతున్నాయి.దీంతో కుంటాల బిజెపిలో లుకలుకలు తారస్థాయికి చేరుకున్నాయి.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కుంటాల మండలం బిజెపి నూతన అధ్యక్షుడి నియామకం,ఎటువైపు దారితీస్తుందని పార్టీ క్యాడర్ లో ఆందోళన నెలకొంది.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగడం అభినందనీయమని రాష్ట్ర మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయిలో నిర్మల్‌కు చెందిన భూపాల్ రెడ్డి లక్ష్మీ ల కూతురు నైనా రెడ్డిని శనివారం క్యాంపు కార్యాలయంలో శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.నైనా రెడ్డి రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించి నిర్మల్ జిల్లాకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఎండలు, వడగాలుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తం

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** జిల్లాలో ఇటీవల ఎండ తీవ్రత బాగా పెరిగిన నేపథ్యంలో వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో సూచించారు. వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు, సూచనలు పాటించాలని చెప్పారు. చిన్నారులు, వృద్ధుల విషయంలో మరింత అప్రమత్తత అవసరమని అన్నారు. ఎప్పటికప్పుడు మంచినీరు, గ్లూకోజ్, ఎలక్ట్రోరల్ పౌడర్ వంటివి అందించాలని అన్నారు. వీలైనంత వరకు వృద్ధులు, చిన్నారులను గాలి ఆడే ప్రదేశాల్లో ఉండేలా చూడాలన్నారు. జాగ్రత్తలు పాటించడం ద్వారా వడదెబ్బ మరణాలు అరికట్ట వచ్చని, ఎండతీవ్రత వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి మెదడు మీద ప్రభావం చూపుతుందన్నారు. చెమట, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు, మగత నిద్ర, కలవరింతలు, ఫిట్స్, పాక్షికంగా అపస్మారక స్థితి, ఎండలో బయటకు వెళ్లినప్పుడు ఈ లక్షణాలు కనిపిస్తే సమీపంలోని వైద్యుడిని సంప్రదించి ప్రాథమిక చికిత్స పొందాలని సూచించారు. వడదెబ్బ బారిన పడకుండా గొడుగు వాడడం, తెలుపురంగు లేదా పలుచని చేనేత వస్త్రాలు ధరించాలని చెప్పారు. తలకు టోపి కానీ రుమాలు కానీ వాడాలన్నారు. వేడిగాలులు తగలకుండా చూసుకోవాలని, ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య కాలంలో ఆరుబయట అధిక శారీరక శ్రమతో కూడిన పనులు చేయవద్దని సూచించారు. దూర ప్రయాణాలు చేయాల్సి వచ్చినప్పుడు ఉదయం 11 గంటలలోపు, సాయంత్రం 4 గంటల తర్వాత చేయాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు ఒక గ్లాసు మంచి నీరు తాగాలన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ ప్రదేశానికి తీసుకెళ్లాలని, చల్లని నీటిలో ముంచిన వస్త్రంతో శరీరం తుడవాలని, శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చేవరకు అలాగే చేస్తుండలాని సూచించారు. అధికారులు స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, మజ్జిగ వంటివి సరఫరా చేయాలని కోరారు. వడగాల్పుల ప్రభావం సామాన్య ప్రజలపై పడకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రుల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అదే విధంగా వేడి ప్రదేశాల్లో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్ధతి అవలంభించేలా చూడాలన్నారు. బస్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్థనా స్థలాల వంటి పబ్లిక్ ప్రాంతాలలో అవసరమైన షెల్టర్లు, త్రాగునీరు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ వెల్లడించారు.

## విద్యార్థులు భవిష్యత్తులో మరింతగా రాణించాలి

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు శనివారం అభినందించారు. ఈ సందర్భంగా రాఘవపేట ప్రభుత్వ పాఠశాలలో చదివి 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సంతోష్, లాస్య శ్రీ లను ఘనంగా సన్మానించి అభినందన తెలిపారు. భవిష్యత్తులో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని చదువుల్లో మరింతగా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి, నాయకులు నల్ల బాపురెడ్డి, అంతడుపుల నర్సయ్య, సురేందర్, రాము, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

## ప్రాధాన్యత లేని ప్రభుత్వ శిక్షణా శిబిరాలు

బిసి విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సిరిశెట్టి రాజేష్ గౌడ్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థలను బ లోపేతం చేయడానికి అహర్నిషలు ప్రయత్నా లు చేస్తుంటే కరీంనగర్ జిల్లా పాలన అధికారులు మాత్రం ప్రైవేట్ కళాశాల, పాఠశాలలో శిక్షణ శిబిరాలు, క్రీడా ఉత్సవాలు, వివిధ సాం స్కృతిక కార్యక్రమాలు, తదితర పోటీలకు అతిథులుగా వెళ్లి ప్రై వేట్ విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ఆసక్తి చూపడం వెనుక ఆంతర్యమేమిటని బిసి విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సిరిశెట్టి రాజేష్ గౌడ్ ప్రశ్నించారు. ఇంగ్లీష్ టెట్ హెడ్, మ్యాథ్స్,సైన్స్ ఒలంపియాడ్, ప్రోగ్రాం కాంటాక్ట్స్‌పై కురిక్యాల ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు వచ్చి ప్రైవేట్ విద్యాసంస్థలలో ఉచిత కోచింగ్‌ల పేరుతో విధ్యార్థులకు సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తూ ప్రభుత్వ విద్యావ్యవస్థలను అతలాకుతలం చేయడం సరికాదన్నారు. కోచింగ్‌లో ఇకపై ప్రభుత్వ పాఠశాలలో విధ్యార్థులు చేరే అవకాశం తక్కువ అవుతాయని, జిల్లా ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి ఉచిత సమ్మర్ క్యాంపులను ప్రభుత్వ పాఠశాలలలో మాత్రమే నిర్వహించాలని కోరారు.

## కుల గణన చరిత్రాత్మకం



**ప్రజాపక్షం / ధర్మపురి :** దేశంలో జనగణన, కుల గణన చేపట్టాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ బిజెపి అధ్యక్షులు గాజు భాస్కర్ అన్నారు. కుల గణన నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ ధర్మపురి పట్టణంలో శనివారం బిజెపి నాయకులు, ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం జరిపారు. ఈ సందర్భంగా గాజు భాస్కర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి కేంద్రంలోని ఏ ప్రభుత్వం కూడా కుల గణన, జన గణన జరపలేదన్నారు. 1931 బ్రిటీష్ పాలన సమయంలో కుల గణన జరిగిందని మళ్లీ 94 ఏళ్ల అనంతరం ప్రధాని మోదీ చొరవతో దేశ వ్యాప్తంగా కుల గణన జరగనుందని అన్నారు. యావత్ ప్రజల పక్షాన ప్రధానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మ ణ్, వైకుంఠం, శ్యాం, సురేందర్, గుండయ్య, సత్యనారాయణ, రవి కుమార్, మాధవ్, శ్రీధర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్

(మొదటి పేజీ తరువాయి)

యూనిఫామ్ కుట్టుమిషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా యూనిఫామ్ కుట్టు వేస్తున్న స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చే యూనిఫామ్ నాణ్యంగా కుట్టాలన్నారు. సౌకర్యంగా ఉండాలని, డబుల్ స్టిచ్ వేయాలని సూచించారు. నిర్ణయించిన ధర కంటే రెండు రూపాయలు అదనంగా చెల్లిస్తామని, నాణ్యతలో రాజీ పడొద్దని అన్నారు. సకాలంలో యూనిఫామ్ కుట్టుపని పూర్తిచేయాలన్నారు. కుట్టుపని పూర్తి అయిన తర్వాత మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రతి యూనిఫామ్ క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. కొత్తపల్లి పరిధిలోని 13 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సంబంధించిన యూనిఫామ్‌లు ఇక్కడ కుట్టిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్‌డిఎ పిడి వేణుమాధవ్ ఉన్నారు.

### ఇందిరమ్మ మోడల్ ఇల్లు పరిశీలన

తిమ్మాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో రూ.5లక్షల వ్యయంతో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. మండల కేంద్రాల్లో నిర్మిస్తున్న మోడల్ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ఇండ్ల నిర్మాణం ద్వారా లబ్ధిదారులు రూ.5 లక్షల వ్యయంలో ఇండ్లను ఎలా నిర్మించుకోవాలో ఒక ఆలోచనకు వస్తారన్నారు. ఈ మోడల్ ఇంటి నిర్మాణంతో లబ్ధిదారులు ఖర్చు విషయంలో నిర్దిష్ట అంచనాకు వస్తారన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని గ్రంథాలయాన్ని పరిశీలించారు. ఇక్కడ ఉన్న ఖాళీ భవనాల్లో అంగన్‌వాడీలు, క్యాంటీన్ వంటి ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యాలయ ఆవరణలో పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలు పెంచాలని అన్నారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, గృహ నిర్మాణ సంస్థ పిడి గంగాధర్,తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

### నీట్ పరీక్ష ఏర్పాట్ల పరిశీలన

ఎల్ఎండి కాలనీలోని కేంద్రీయ విద్యాలయంలో ఆదివారం జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థులకు త్రాగునీటితో పాటు ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థుల ఐడి ప్రూఫ్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని, పూర్తిగా తనిఖీ చేశాకే లోపలకి అనుమతించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో సిసి కెమెరాల పనితీరును పరీక్ష కేంద్రాల్లో సిసి కెమెరాల పనితీరును మరోసారి చూసుకోవాలని ఆదేశించారు. ప్రశ్న, జవాబు పత్రాల తరలింపుకు పటిష్టబందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, నెహ్రూ యువ కేంద్ర కో ఆర్డినేటర్ రాంబాబు, క్వాలిటీ కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఆంజనేయులున్నారు.

## పదవీ విరమణ పొందిన హోం గార్డ్



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** పోలీస్ శాఖలో హోంగార్డ్‌గా గత 34 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రామ చంద్రం ను జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ భీమ్‌రావు పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని అన్నారు. సుదీర్ఘకాలంగా వి ఛ ధులు నిర్వహించి పదవివిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలోఎలాంటి సమస్య వచ్చినా తానను సంప్రదించవచ్చని పోలీస్ రిటైర్డ్‌మెంట్ కేవలం తాన వృత్తి, కానీ తన వ్యక్తిత్వానికి కాదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వేణు పాల్గొన్నారు

## దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది

రాష్ట్ర సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/ హనుమకొండ ప్రతినిధి:** దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని, సన్న బియ్యం పంపిణీతో 84 శాతం నిరుపేదలకు ఆకలి తీరుతోందని, ధాన్యం పండించడంలో ఉమ్మడి రాష్ట్రంలోని రికార్డును అధిగమించామని, రాష్ట్రంలో రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ కొనసాగుతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందన్నారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ, సుందరీకరణ పనులు ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ఎమ్మెల్యే లు, కలెక్టర్లు, పాల్గొన్నారు.

## రైల్వే ఎడిఎంఇకి సమ్మె నోటీసు



**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం రైల్వేస్టేషన్‌లోని సిఅండ్‌డబ్ల్యు డిపో ఎడీఎంఈకి, సంబంధిత అధికారులకు శనివారం సమ్మె నోటీసును అందజేసినట్లు సిఐటియు పెద్దపల్లి జిల్లా కోశాధికారి ఎం.రామాచారి తెలిపారు. ఈనెల 20న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో రైల్వేలోని అన్ని విభాగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు బొంకూరి మహేష్, కె.తిరుపతి, ఇ.ప్రదీప్, లాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 5 ఎలిగేడులో రెవెన్యూ సదస్సు

(మొదటి పేజీ తరువాయి)

ముప్పిరి తోట గ్రామంలో మే 17,19 తేదీల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు.భూ భారతి చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారం పై ఎలిగేడు మండలంలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని, ఎలిగేడు మండలంలో భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలలో డబ్బు చాటింపు ద్వారా ప్రచారం చేయాలని, రెవెన్యూ సదస్సుల అంశం ప్రతి ఒక్కరికి తెలిసేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్,ఎలిగేడు తాహసిల్దార్ బషీరోద్దీన్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.